


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

బుధవారం 03 సెప్టెంబర్ 2025 పేజీలు 06

ఆదిలాబాద్

మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్




### పంట నష్టపోయిన ప్రతి రైతుకు

## పరిహారం అందిస్తాం

- ◆ కాళేశ్వరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్ కారణంగా గత 5 సంవత్సరాల నుండి రైతులు పంట నష్టపోతున్నారు
- ◆ చెన్నూరు ప్రాంతంలో ప్రాజెక్టు లేని సమయంలో కూడా రైతులు సాధారణం కంటే 70 శాతం అధికంగా పంట దిగుబడి సాధించారు
- ◆ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిహారం మంజూరు అయ్యే విధంగా కృషి చేస్తా
- ◆ రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద



**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**
ఇటీవల ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాల కారణంగా జిల్లాలో పంట నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం అందించే విధంగా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. మంగళవారం జిల్లాలోని చెన్నూర్ మండలం సుందర శాల గ్రామంలో కాళేశ్వరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్ వలన నష్టపోయిన పంట పొలాలను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డి.సి.పి. ఎ.భాస్కర్, జిల్లా అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ భారీ వర్షాలు, వరదల కారణంగా పంట నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారం అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

మిగితా. 2లో

### ప్రజా రవాణాకు ఇబ్బందులు లేకుండా

## చర్యలు తీసుకోవాలి

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి, సూర్య మేజర్ న్యూస్ :**
జిల్లాలో ప్రజా రవాణాకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కసాబ్ వాడి వార్డులో గల అంతర్గత రహదారులు, మురుగు కాలువలను మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా రహదారులపై ఏర్పడిన గుంతలకు తక్షణమే మరమ్మత్తులు చేపట్టాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ప్రజలకు,వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, దోమల అభివృద్ధిని అరికట్టేందుకు మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని,



ఆయిల్ బాల్స్, బ్లీచింగ్ పౌడర్ పిచికారి చేయాలని,ప్రతిరోజు చెత్తను సేకరించాలని తెలిపారు.

మిగితా.. 2లో

### అర్హులైన నిరుపేదలకు

## రెండు పడక గదుల ఇండ్లు

### - రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద

2లో



### బీ సి స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో

## ఉచిత గ్రూప్స్ కోచింగ్

### ,,,, జిల్లా కలెక్టర్ రాజర్షి షా





## డిజిటల్ జనరల్ క్రాప్ట్ ఎస్టిమేషన్ సర్వేను లోపాల్లేకుండా పూర్తి చేయాలి

### - జిల్లా కలెక్టర్ అభిలాష

**నిర్మల్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**
జిల్లాలో జరుగుతున్న డిజిటల్ జనరల్ క్రాఫ్ట్ ఎస్టిమేషన్ సర్వేను లోపాల్లేకుండా ఖచ్చితత్వంతో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సర్వేపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు.సర్వే ప్రక్రియలో ప్రతి అధికారి పూర్తి అవగాహనతో వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు. పొరపాట్లు లేకుండా సర్వే చేయడం వల్ల పంట దిగుబడి రేట్ల అంచనాలు పారదర్శకంగా వెలువడతాయని పేర్కొన్నారు.



ప్రస్తుతం కొద్ది రాష్ట్రాల్లో మాత్రమే ఈ డిజిటల్ సర్వే అమలులో ఉందని, దీని ద్వారా ఖచ్చితమైన పంట దిగుబడి వివరాలు లభిస్తాయన్నారు. మొత్తం 68 పంటలపై ఈ సర్వే నిర్వహించాలని,రైతుల సమస్యలను తెలుసుకొని వారికి సరైన అంచనాలు అందించడం ప్రధాన లక్ష్యం అని తెలిపారు. అలాగే, ఇటీవల కురిసిన వర్షాలు, వరదల కారణంగా రైతులు నష్టపోయిన పంటలకు నష్టపరిహారం అందేలా అధికారులు వెంటనే సర్వే చేసి, నివేదికలను సిద్ధం చేసి పంపాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రణాళిక అధికారి జీవరత్నం, వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.






## రోజు వారిగా లక్షల్లో ఆదాయం వస్తున్నా ఎవరికి పట్టని బెల్లంపల్లి ఆర్టీసీ బస్టాండ్

### - శిథిలవస్థకు చేరి బీటలు పారిన వైనం

**బెల్లంపల్లి, సూర్య మేజర్ న్యూస్:**
రాష్ట్రంలోని ప్రధాన ఆర్టీసీ బస్టాండ్ లలో ఒకటైన బెల్లంపల్లి ఆర్టీసీ బస్టాండ్ నేడు దయనీయ స్థితిలో కొట్టు మిట్టతాడుతోంది. కనీసం త్రాగు నీటి సౌకర్యం కూడా లేక పోవడంతో ప్రయాణీకులు నీటిని బయట కొనుక్కొని తెచ్చుకుంటున్నారు. భవనం అంతా శిథిలావస్థలోకి చేరి బీటలు పారి కూలిపోయే దయనీయ స్థితిలో కొట్టు మిట్టాడుతోంది. ( మిగితా..2లో )

## దేశిదారు మద్యం రవాణా చేస్తున్న ముగ్గురు వ్యక్తులు అరెస్ట్

**కాగజ్ నగర్ టౌన్ సెప్టెంబర్ 2 సూర్య మేజర్ న్యూస్:**
నిషేధిత దేశీదారు మద్యం రవాణా చేస్తున్న వారిని మంగళవారం అదుపులోకి తీసుకున్నట్లు జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం మహారాష్ట్ర నుండి కాగజ్నగర్కు అక్రమ మద్యం తరలిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ బృందం తక్షణమే స్పందించి, కాగజ్ నగర్ బస్ స్టాండ్ ప్రాంతంలో కారును (ఎంహెచ్34ఏఏ1706) తనిఖీ చేయగా, ప్లాస్టిక్ సంచుల్లో ప్యాక్ చేసి ఉంచిన 1,050 సీసాల (ప్రతి సీసా 90 మిల్లీ లీటర్లు) దేశీదారు మద్యం బయటపడింది.



స్వాధీనం చేసుకున్న మద్యం విలువ సుమారు రూ.63,000 ఉంటుందని తెలిపారు.ఈ ఆపరేషన్లో టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రాణా ప్రతాప్ తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

పంట నష్టపోయిన ప్రతి రైతుకు

# పరిహారం అందిస్తాం

**- కాళేశ్వరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్ కారణంగా గత 5 సంవత్సరాల నుండి రైతులు పంట నష్టపోతున్నారు- చెన్నూరు ప్రాంతంలో ప్రాజెక్టు లేని సమయంలో కూడా రైతులు సాధారణం కంటే 70 శాతం అధికంగా పంట దిగుబడి సాధించారు- ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిహారం మంజూరు అయ్యే విధంగా కృషి చేస్తా- రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద**


మొదటి పేజీ తరువాయి...



కాళేశ్వరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్ కారణంగా గత 5 సంవత్సరాల నుండి రైతులు పంట నష్టపోతున్నారని, గత సంవత్సరం కూడా పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందించడం జరిగిందని తెలిపారు. చెన్నూరు ప్రాంతంలో ప్రాజెక్టు లేని సమయంలో కూడా రైతులు సాధారణం కంటే 70 శాతం అధికంగా పంట దిగుబడి సాధించారని, ఇలాంటి సందర్భంలో ఈ సంవత్సరం పంట నష్టపోయిన ప్రతి రైతుకు న్యాయం చేసే విధంగా నష్టపరిహారం అందిస్తామని తెలిపారు. సుమారు 200 ఎకరాల మేర పంట నష్టం జరిగినట్లు రైతులు రాష్ట్ర మంత్రి దృష్టికి తీసుకురాగా జిల్లా వ్యవసాయ శాఖ అధికారుల సమన్వయంతో స్పష్టమైన నివేదికలు రూపొందించి, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిహారం మంజూరు అయ్యే విధంగా కృషి చేస్తామని తెలిపారు. దుగ్నేపల్లి గ్రామపంచాయతీలోని పెద్దగూడెం, నారాయణపూర్ గ్రామాలలో పర్యటించి ప్రజలకు అందుతున్న ప్రభుత్వ పథకాలు, సౌకర్యాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజా ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తూ అభివృద్ధి, సంక్షేమ పథకాలను మారుమూల గ్రామాల వరకు అమలు చేస్తుందని తెలిపారు. గ్రామంలో నీటి అవసరాలను తీర్చేందుకు బోర్ వెల్‌లు, ఇతర సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవడంతో పాటు ప్రజల ఆరోగ్యం దృష్ట్యా పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టడం జరుగుతుందని తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో అవసరమైన మందులు అందుబాటులో ఉంచి ప్రజలకు సకాలంలో వైద్య సేవలు అందించడం జరుగుతుందని, వ్యాధుల వ్యాప్తిని నియంత్రించేందుకు పాటించవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం కోటపల్లి మండలం అన్నారం గ్రామంలో పర్యటించి పరిస్థితిని సమీక్షించారు. భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా అధికార యంత్రాంగం ప్రజలకు అందుబాటులో ఉంటూ అత్యవసర సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. లోతట్టు, వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి పునరావాసం కల్పించడం జరిగిందని తెలిపారు. గ్రామ పంచాయతీల పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, వర్షపు నీరు నిలువ ఉండకుండా అంతర్గత రహదారులు, మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తూ తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్త చర్యలతో పాటు ప్రజా రక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అంతకు ముందు చెన్నూర్ పట్టణంలోని శాసనసభ్యుల క్యాంపు కార్యాలయంలో కొలువుదీరిన గణనాథుడికి రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా, సంతోషంగా ఉండాలని కోరుతూ ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా రవాణాకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

మొదటి పేజీ తరువాయి...



అనంతరం గోడవెల్లి వద్ద పెద్దవాగులో వినాయక నిమజ్జన ప్రదేశాన్ని పరిశీలించారు. పట్టణంలోని వినాయకులను నిమజ్జనం కొరకు ఇక్కడికే తీసుకు వస్తారని, భక్తులకు, వినాయక శోభయాత్ర వాహనాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రహదారి చదును చేయాలని, నిమజ్జన ప్రదేశం వద్ద వాహనాలు తిరిగే విధంగా ఉండేలా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. నిరంతరం వెలుతురు ఉండే విధంగా లైట్లు ఏర్పాటు చేయాలని, వినాయక ప్రతిమల నిమజ్జనం కొరకు క్రేన్ ఏర్పాటు చేయాలని తెలిపారు. నిమజ్జనం రోజున భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ మున్సిపల్ కమిషనర్ గజానన్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన నిరుపేదలకు రెండు పడక గదుల ఇండ్లు - రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద

**మంచిర్యాల,సూర్య మేజర్ న్యూస్ :**



అర్హులైన నిరుపేదలకు రెండు పడక గదుల ఇండ్లను అందించడం జరుగుతుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. మంగళవారం జిల్లాలోని మందమర్రి మండలం రామకృష్ణాపూర్ ప్రాంతంలో గల ఆఫీసర్స్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, అధికారులతో కలిసి హాజరై లబ్ధిదారులకు రెండు పడక గదుల ఇండ్ల పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలకు రెండు పడక గదుల ఇండ్ల పట్టాలు అందజేయడం జరిగిందని తెలిపారు. ప్రజా సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. గత 10 సంవత్సరాలుగా అర్హులకు అందని రేషన్ కార్డులను ప్రభుత్వం అందించిందని, 500 రూపాయలకు రాయితీ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, చౌక ధరల దుకాణాల ద్వారా రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు తోడ్పాటు అందించడం జరుగుతుందని తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా రైతు భరోసా పథకంలో 20వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాలలో జమ చేసి పంట సాగుకు ముందే పెట్టుబడి సాయం అందించడం జరిగిందని తెలిపారు. వ్యవసాయ సాగుకు అవసరమైన యూరియా జిల్లాలో అందుబాటులో ఉందని, సాగు దశకు అనుగుణంగా రైతులకు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఫర్టిలైజర్ డీలర్లు రైతులకు కార్యచరణ ప్రకారం యూరియా, ఇతర ఎరువులను అందించాలని, రైతులకు విక్రయించిన వాటికి సంబంధించి రసీదులు చారి చేయడంతో పాటు రికార్డులు సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. జిల్లాలో ఇటీవల అక్రమ రవాణా జరుగుతున్న వాహనాన్ని పట్టుకొని కేసులు నమోదు చేయడం జరిగిందని, ఫర్టిలైజర్ డీలర్లు నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రైతులు, సాగు చేస్తున్న భూమి వివరాలు, ఆధార్ అనుసంధానం ప్రకారం అధిక మొత్తంలో యూరియా, ఇతర ఎరువుల కొనుగోలు చేసినట్లయితే వివరాలపై ప్రత్యేక నిఘా ఉంచడం జరిగిందని తెలిపారు. రెండు పడక గదల ఇండ్లను అర్హులకు మాత్రమే అందిస్తామని, ఉద్యోగులు, ఇండ్లు కలిగిన వారు, అనర్హులకు కేటాయించడం జరుగదని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు రాని అర్హులైన వారు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, అర్హులైన ప్రతి ఒక్కరికి అందించడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు నిబంధనల ప్రకారం 600 చదరపు అడుగుల విస్తీర్ణంలో మాత్రమే ఇల్లు నిర్మించుకోవాలని, బిల్లులు మంజూరు చేసేందుకు సులభతరం అవుతుందని తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు 3 వేల ఇందిరమ్మ ఇండ్లకు 1 లక్ష రూపాయలు అందించడం జరిగిందని తెలిపారు. అనంతరం 230 మంది లబ్ధిదారులకు రెండు పడక గదుల ఇండ్ల పట్టాలు పంపిణీ చేశారు. ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా భీమారం మండల కేంద్రానికి చెందిన తగరపు కావ్య కు మంజూరు చేసిన 10 లక్షల రూపాయల విలువ గల సంచార చేపల విక్రయ వాహనం ప్రారంభించారు. ఇందులో 6 లక్షల రూపాయలు ప్రభుత్వం రాయితీ అందించగా జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో 4 లక్షల రూపాయల స్వయం సహాయక సంఘాల రుణ సదుపాయం కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## బీ సి స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో ఉచిత గ్రూప్స్ కోచింగ్ -కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, సెప్టెంబర్ 2, సూర్య మేజర్ న్యూస్**

బీసీ సంక్షేమ శాఖ, బీసీ స్టడి సర్కిల్ ఆధ్వర్యంలో గ్రూప్ 1,2,3,4, ఆర్ ఆర్ బీ ఎస్ఎస్సి,బ్యాంకింగ్‌ల పై 5 నెలల ఉచిత ఫౌండేషన్ శిక్షణా ప్రారంభోత్సవ కార్యక్రమానికి మంగళవారం ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన గావించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2025 సంవత్సరంలో ఫిబ్రవరి నుండి జూన్ వరకు ఆర్ఆర్బీ ఎస్ఎస్సీ బ్యాంకింగ్ ఉచిత శిక్షణ 100 మందికి ఇవ్వడం జరిగిందనీ, ఈ నెల సెప్టెంబర్ 2025 సంవత్సరంలో గ్రూప్స్ 1,2,3,4 ఆర్ఆర్బి ఎస్ఎస్సి బ్యాంకింగ్ ఐదు నెలల ఉచిత శిక్షణ ఫౌండేషన్ కోర్స్ 100 మంది అభ్యర్థులతో ఈ రోజు నుండి ప్రారంభించడం జరిగినదని, వీరికి ప్రతి నెల 1000 రూపాయల స్టైపాండ్ ఇస్తున్నామని తెలిపారు. 2023 - 24, 2024 - 25 సంవత్సరంలలో దాదాపు 650 మంది శిక్షణ తీసుకోగ 178 మంది ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారని, అన్ని పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు మాసపత్రికలు న్యూస్ పేపర్లు విద్యార్థులకు అందుబాటులో ఉన్నాయన్నారు. లైబ్రరీ, స్టడీ హాల్ ఉదయం 6 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు నిర్వహించడంజరుగుతుందన్నారు ఈ సందర్భంగా 250 మంది ప్రతిరోజు విద్యనభ్యసిస్తున్నారని, ప్రతిరోజు ఫోన్ ఇన్ కార్యక్రమం ద్వారా 10 ఏ.ఎం. 5పి.ఎం.రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలకు సంబంధించి అధ్యాపకులు బోధిస్తున్నారని అన్నారు. పోటీ పరీక్షలలో ఎలా చదవాలి? ఏ విధంగా ఉద్యోగం సాదించాలి? మొదలైన అంశాలను తెలియజేయడం,టెలిగ్రామ్ గ్రూప్ ద్వారా 15000 వేల మందికి విద్యా ఉద్యోగ సమాచారం అందించడం , వాట్సాప్ గ్రూప్ ద్వారా 10,000 మందికి విద్య ఉద్యోగ సమాచారం అందించడం, నిపుణులైన అధ్యాపకుల చేత ఉచిత శిక్షణ డైలీ, వారంతపు, పూర్తి పరీక్షలను నిర్వహించడం, విద్యార్థులకు తమపై తమకు నమ్మకం పట్టుదల క్రమశిక్షణ తీవ్ర తపన కచ్చితంగా ఉద్యోగం సాధించే విధంగా వీలైనాన్ని ఎక్కువగా నమూనా పరీక్షలను నిర్వహించడం జరుగుతుందన్నారు ఈ ఐదు నెలల ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా శిక్షణా పూర్తి చేసుకొని ఉద్యోగాలు సాధించిన వారిని ఈ సందర్భంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ అధికారి రాజలింగు, డైరెక్టర్, రిటైర్డ్ ప్రొఫెసర్, విజయబాబు, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.



## రోజు వారీగా లక్షల్లో ఆదాయం వస్తున్నా ఎవరికి పట్టని బెల్లంపల్లి ఆర్టీసీ బస్టాండ్ - శిధిలవస్థకు చేరి బీటలు పారిన వైనం

మొదటి పేజీ తరువాయి...

బెల్లంపల్లిలో బస్టాండ్ 36 ఏళ్ల క్రితం నిర్మించగా ఆలనా పాలనా లేక వెలవెలబోతోంది. కురుస్తున్న వర్షాలకు బస్టాండ్ భవనం స్లాబ్ పై భాగం అంతా ఉరుస్తూ ఉంది. భవనం పై భాగం గోడలు పగుళ్లు తేలి బీటలు పారి దీన స్థితిలో ఎప్పుడు కూలి పోతుందోనని తీవ్ర భయాందోళనలో ప్రయాణీకులు వ్యక్తం చేస్తున్నారు. బస్టాండ్ ప్రాంగణం చిట్టడివిని తలపిస్తోంది. చుట్టూ అడవిలా చెట్లతో, పిచ్చి మొక్కలతో నిండి పోయి భయానక వాతావరణాన్ని తలపిస్తోంది. రాత్రి వేళలో సరైన వీధిలైట్లు లేవు నామ మాత్రంగానే ఉన్నాయి. మిలుకు మిలుకు మనే లైట్లతోబస్టాండ్ చుట్టూ చీకటితో నిండి పోయి ఉంటుంది. రాత్రి 8 దాటితే ప్రయాణీకులు రాలేని, ఉండలేని పరిస్థితి నెలకొంది. దీంతో ఇక్కడ నైట్ హాల్ట్ బస్సుల్లో ఉండే డ్రైవర్లు, కండక్టర్లు బిక్కు బిక్కు మంటూ గడపాల్సిందే... అంతే కాదు బెల్లంపల్లి పట్టణం, గోదావరిఖని, మంచిర్యాల,ఆసిఫాబాద్, కొత్తగూడెం, పరకాల, సిరిసిల్ల, డిపోలకు తల మాణికంగా ఆదాయ వనరుగా ఉంది. రోజు వారీగా ఇక్కడి నుంచి వివిధ ప్రాంతాలకు 25 వేల మంది, ఇతర ప్రాంతాలనుంచి బెల్లంపల్లి కి దాదాపు 20 వేల మంది వస్తూ ఉంటారు. రోజు వారిగా ఒక్క బెల్లంపల్లి నుంచే ఆర్టీసీ సంస్థకు లక్షల్లో ఆదాయం వస్తోంది. విచిత్ర మేమిటంటే ఈ బస్టాండ్ లో గత నెల రోజులుగా స్వీపింగ్, టాయిలెట్ ల క్లీనింగ్ కాంటాక్ట్ ఐపోవడంతో క్లీనింగ్ నిలిచి పోయింది. దీంతో మూత్ర శాలలు, టాయిలెట్లు దుర్గంధాన్ని వెద జల్లు తూందని ప్రయాణికులు పేర్కొంటున్నారు. బస్టాండ్ కు రోజు వారీగా వచ్చే ప్రయాణికులు, విద్యార్థులు ఒంటికి, రెంటికీ వచ్చిన వారు ముక్కు మూసుకొని వెళ్లాల్సిందే లేదంటే ఆరుబయటకు వెళ్లాల్సిన దుర్భర పరిస్థితులు నెలకొన్నాయి. చివరన నిర్మించిన బస్టాండ్ రక్షణ లేకుండా పోయింది. కాగా బస్టాండ్ ప్రాంగణం ఆసిఫాబాద్ డిపో పరిధిలో కాంటాచౌరస్థా బస్టాప్ గోదావరిఖని డిపో పరిధిలో,రూరల్ బస్టాప్ మంచిర్యాల డిపో పరిధిలో ఉన్నాయి. ఆర్టీసీ బస్సు డిపో ఏర్పాటు కోసం 1989- 90 లో ఇక్కడ 5 ఎకరాల స్థలాన్ని కేటాయించారు. రోజు వారీగా లక్షల్లో ఆదాయం వస్తున్నా 35 ఏళ్ళుగా ఇక్కడ బస్ డిపో ఏర్పాటు ఊసే లేదని ప్రజలు వాపోతున్నారు.



# విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెనూ ప్రకారం భోజనం అందించాలి

## - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**వాంరిడి , సూర్య మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెనూ ప్రకారం పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. మంగళవారం జిల్లాలోని వాంకిడి మండల కేంద్రంలో గల గిరిజన సంక్షేమ బాలికల



వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. 10వ తరగతి విద్యార్థులను వార్షిక పరీక్షలకు ఇప్పటి నుండి సన్నద్ధం చేయాలని తెలిపారు. పాఠశాల పరిసరాలు, స్నానపు గదులు, మూత్రశాలలు పరిశుభ్రంగా ఉంచాలని, వ్యక్తిగత పరిశుభ్రత ఆవశ్యకతపై విద్యార్థులకు వివరించాలని తెలిపారు. ఆరోగ్య





ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి వంటశాల, మధ్యాహ్న భోజనం నాణ్యత, వంట సరుకులు, కూరగాయలు, తరగతి గదులు, హాజరు పట్టికలు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పటు పోషక విలువలు కలిగిన ఆహారాన్ని మెనూ ప్రకారం అందించాలని తెలిపారు. విద్యార్థుల హాజరు శాతంపై ప్రధానోపాధ్యాయురాలని వివరాలు అడిగి తెలుసుకుని విద్యార్థులు పాఠశాలకు గైర్హాజరు కాకూడదని, దీర్ఘకాలంగా పాఠశాలకు హాజరు కాని విద్యార్థినులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, గణితం, ఆంగ్లం, సైన్స్ సబ్జెక్టులపై విద్యార్థులకు పూర్తి అవగాహన కల్పించాలని, తరగతిలో కార్యకర్త 24 గంటలు అందుబాటులో ఉండి విద్యార్థుల ఆరోగ్యం పట్ల ఎప్పటికప్పుడు సమీక్షించాలని తెలిపారు. తరగతి గదులు విద్యార్థులకు సబ్జెక్టులలో పలు ప్రశ్నలు అడిగి వారి అభ్యాసన సామర్థ్యాలను పరీక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి రమాదేవి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ సేవలు ఎన్నటికీ మరువలేనివి బోరంచు శ్రీకాంత్ రెడ్డి

**మావల, సూర్య మేజర్ న్యూస్**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర




ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో వారి నివాసంలో వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ మహానేత వైఎస్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆనాడు అయన చేసిన సేవలను కొనియాడుతూ నినాదాలు చేసారు. అనంతరం బోరంచు శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ సంక్షేమానికి కొత్త నిర్వచనం ఇచ్చి, పేదవాడి జీవితానికి భరోసా ఇచ్చి తెలుగు ప్రజల హృదయాల్లో చెరగని సంతకం చేసిన డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి సేవలు ఎన్నటికీ మరువలేనివని అన్నారు. ఆయన పాలనలో ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ, ఉచిత విద్యుత్ సరఫరా, ఫీజు రీయింబర్స్‌మెంట్, జలయజ్ఞం, ఇందిరమ్మ గృహాలు వంటి పథకాలు ఆనాడు సమాజంలో సామాజిక, ఆర్థిక అభివృద్ధికి ఒక బలమైన పునాది వేశాయని గుర్తుచేశారు. రైతు కోసం, పేదల కోసం, విద్యార్థుల కోసం జీవితాన్ని అంకితం చేసిన నాయకుడన్నారు. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పేదలకు ఉచిత వైద్య సేవలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ ద్వారా అనేక మంది నిరుపేద విద్యార్థులకు ఉన్నత విద్య అందుబాటులోకి వచ్చిందన్నారు. ఈ పథకాలు ఆయన ప్రజల పట్ల ఉన్న నిబద్ధతకు, సామాజిక న్యాయం పట్ల ఆయన దృష్టికి నిదర్శనమన్నారు. ఆయన ఆశయాలను నెరవేర్చుడానికి మనం అందరం కలిసి పనిచేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మావల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధర్మపురి చంద్రశేఖర్, మాజీ వైస్ ఎంపీపీ అట్ల గోవర్ధన్ రెడ్డి,ఎన్ ఎస్ యూ ఐ మండల అధ్యక్షులు మర్సకోళ్ల గౌతం, అలీమ్, సమీ ఉల్లా ఖాన్, ఆఫ్సర్, మోర్తుజా, వసీం, రెండ్ల రాజన్న, దేవాజీ, రహీమ్, అజీజ్, సంటెన్న , ప్రశాంత్, అక్షయ్, దినేష్, ప్రేమ్, దినేష్, అఫ్సర్ ఖాన్, అజిమ్ ఖాన్, రాకేష్, తరుణ్, శ్రీకర్ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన ఆధ్వర్యంలో డిప్యూటీ సీఎం జన్మదిన వేడుకలు

**అదిలాబాద్ సెప్టెంబర్ 2 సూర్య మేజర్ న్యూస్:**

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పేద ప్రజల అభివృద్ధికై ఎల్లవేళలా కృషి చేస్తారని శ్రీ అంజనీపుత్ర సేవా సమితి జిల్లా




అధ్యక్షులు శ్రీరామ్ అనిల్ కుమార్ అన్నారు. అదిలాబాద్ జిల్లా కేంద్రంలోని జనసేన పార్టీ నాయకులు మరియు శ్రీ అంజనీపుత్ర సేవా సమితి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. అనంతరం వృద్ధాశ్రమంలో వృద్ధులకు దుప్పట్లను పంపిణీ చేసి అక్కడే కేకును కట్ చేసి అభిమాన నాయకుడి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. జనసేన పార్టీ నాయకులు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ అడుగుజాడల్లో నడుస్తూ ఆయన చేస్తున్న సేవలను ప్రజల వద్దకు తీసుకు వెళ్తూ ప్రజాసేవలో జనసేన పార్టీ పవన్ కళ్యాణ్ అభిమానులు ఎప్పుడు ఉంటారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ అంజనీపుత్ర సేవా సమితి అధ్యక్షులు అనిల్ కుమార్,గౌరవ అధ్యక్షులు శ్రీనివాస్, పవన్ కళ్యాణ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు జక్కుల కార్తీక్ అభిమానులు నాయకులు సందీప్, వినయ్, రవితేజ, సంతోష్, వివేక్, లోకేష్, రాము, రవి, ప్రవీణ్, అక్షయ్, కార్తీక్, జానీ తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ రాజ శేఖర్ రెడ్డి సేవలు మరువలేనివి

**కడెం, సెప్టెంబర్ 2,సూర్యమేజర్ న్యూస్ :** ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వర్యులు డాక్టర్ వై ఎస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి వేడుకలు మంగళవారం కడెం మండలం లింగాపుర్ గ్రామంలో ఆ మహా నాయకుడి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు . అనంతరం రాజా శేఖర్ రెడ్డి సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గంగ నర్సయ్య, మహమ్మద్ సలీం, అబ్దుల్ రహీమ్,కసుల భూమన్నా, మారకపు లక్ష్మణ్ , రమేష్ గౌడ్ , వహీద్ ఖానాపూర్ సీనియర్ నాయకులు జహీర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాలుగున్నారు.






## బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క

**ఉట్నూర్, సూర్య మేజర్ న్యూస్ :** ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలం టక్కుగూడ గ్రామానికి చెందిన ఆడ మల్లు పటేల్ ఇటీవల మృతి



చెందారు.విషయం తెలుసుకున్న టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క మంగళవారం వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మల్లు పటేల్ మరణం కుటుంబానికి, గ్రామానికి తీరని లోటు అని పేర్కొన్నారు. దుఃఖ సమయంలో కుటుంబానికి తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.సుగుణక్క వెంట కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర కన్వీనర్ సునీల్ జాదవ్,ఆత్రం రాహుల్, కోట్నాక్ గణపతి, దేవరి ఆడ మాన్కుకారోబారి తొడసం బాధి రావ్,తొడసం భగవంత్ రావ్,దుందేరావ్,కనక సంతోష్,మెస్రం రాము తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం ప్రాజెక్టుపై విష ప్రచారం మానుకోవాలి

**బేల, సెప్టెంబర్ 2, సూర్య మేజర్ న్యూస్ :** కాళేశ్వరంప్రాజెక్టు పై అబద్ధపు ఆరోపణలు చేసి. కేసీఆర్ ను బద్నామ్ చేయడం సరి కాదని మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవుత్ మనోహర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని అంతర్రాష్ట్ర రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టుతో కోటి ఎకరాలకు నీళ్లు అందించాలని లక్ష్యంతో బిఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టును ప్రతిష్టాత్మకంగా నిర్మాణం చేయడం జరిగిందని, ప్రాజెక్టుపై తప్పుడు రిపోర్టు తయారుచేసి విష ప్రచారం చేయడం సరికాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినటువంటి ఆరు గ్యారంటీలు అమలు కావడం లేవని, స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బిఆర్ఎస్ పార్టీ సత్తా చాటుతుందని పేర్కొన్నారు. రైతులకు సరైన టైంలో యూరియా సరఫరా చేయకపోవడం సిగ్గుచేటునని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ప్రమోద్ రెడ్డి, నాయకులు గంభీర్ ఠాక్రే, బాలచందర్, మాస్కె తేజీరావ్, మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.



## గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన మండల అధికారులు

**జన్నారం, సెప్టెంబర్ 02, సూర్య మేజర్ న్యూస్ :** జన్నారం మండలంలో ఈ నెల ఐదున జరగనున్న గణేష్ విగ్రహాల నిమజ్జన ఏర్పాట్లను మండల అధికారులు మంగళవారం సాయంత్రం పరిశీలించారు. తొమ్మిది రోజులపాటు పూజలు అందుకున్న గణనాధులను నిమజ్జనం సమయంలో భక్తులు శోభాయాత్ర గా వెళ్లగా ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ఆయా ప్రాంతాలలో సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని మండల అధికారులు ఎమ్మార్వో రాజ మనోహర్ రెడ్డి, ఎంపీడీవో ఉమర్ షరీఫ్, ఎస్సై




గొల్లపల్లి అనూష, పోనకల్ గ్రామ కార్యదర్శి రేగోండి రాహుల్ ఆదేశించారు. మండల కేంద్రంలో గల పోలీస్ స్టేషన్ సమీపంలో గల వాగులో నిమజ్జనం చేసే ప్రాంతంలో మండలాధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. గణేష్ విగ్రహాలతో వచ్చే వాహనాలకు ఇలాంటి ఇబ్బంది లేకుండా గుంతలను పూడ్చివేయాలని ఆదేశించారు.

## సిర్పూర్ (టి)మండల కేంద్రంలో బి ఆర్ఎస్ నాయకుల రాస్తా రోకో నిరసన

**సిర్పూర్ (టి) సూర్య మేజర్ న్యూస్:** సిర్పూర్ (టి) మండల కేంద్రంలో మంగళ వారం భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) పార్టీ నాయకులు పిసి ఘోష్ కమిషన్ నివేదికకు వ్యతిరేకంగా రాస్తా రోకో కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూబిజెపి ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు అసెంబ్లీ సాక్షిగా అబద్ధాలు ఆడుతున్నారని, అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమవుతోందని బిఆర్ఎస్ మండల కన్వీనర్ అస్లాంబిన్ అబ్దుల్లా అన్నారు.తుమ్మిడేటి ప్రాజెక్టు సంబంధించిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ పార్టీ ప్రజల హక్కుల కోసం, అభివృద్ధి కోసం నిరంతరం పోరాడుతుందని, ప్రభుత్వం తన బాధ్యతలను నెరవేర్చే వరకు నిరసన కార్యక్రమాలు కొనసాగుతాయని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలోఅస్లాంబిన్ అబ్దుల్లా మండల కన్వీనర్, బిఆర్ఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బాలల హక్కుల పరిరక్షణ, భద్రతకు ప్రాధాన్యతనివ్వాలి
## - జూనియర్ సివిల్ జడ్జి పొన్నపల్లి మౌనిక

**ఉట్నూర్ సూర్య మేజర్ న్యూస్ :** బాలల హక్కుల పరిరక్షణ, బాలల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జూనియర్ సివిల్ జడ్జ్ పొన్నపల్లి మౌనిక అన్నారు. మంగళవారం ఆదిలాబాద్ జిల్లా డబ్ల్యూ.సి.డి., ఎస్.సి. శాఖ ఆధ్వర్యంలో ఉట్నూర్ డివిజనల్ పరిధిలోని అన్ని యాజమాన్యాలకు సంబంధించిన ఉపాధ్యాయులకు పి.ఎం.ఆర్.సి. భవనంలో ఏర్పాటు చేసిన 2 రోజుల శిక్షణ కార్యక్రమాన్ని సబ్ కలెక్టర్ యువరాజ్ మర్మాట్, ఎ.ఎస్.పి. కాజల్ సింగ్ లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జి మాట్లాడుతూ బాలల భద్రతకు చేపట్టవలసిన అంశాలు, ఫోక్సో చట్టం ప్రాధాన్యతను శిక్షణ తరగతులలో ఉపాధ్యాయులు తెలుసుకోవాలని, 18 సంవత్సరాల లోపు వయసుగల బాలబాలికలు ఈ చట్టం పరిధిలోకి వస్తారని తెలిపారు. బాల్యం దశలోనే లైంగిక వేధింపులు, శారీరక సంబంధాలు, గుడ్ టచ్ - బాడ్ టచ్ వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. బాలబాలికలు అధిక సమయం పాఠశాలలోని కేటాయిస్తారని, ఈ నేపథ్యంలో విద్యార్థుల ప్రవర్తనలో ఏమైనా మార్పులు వచ్చినట్లయితే వారితో మాట్లాడి కౌన్సిలింగ్ ఇవ్వాలని, చట్టంలో పేర్కొన్న విధంగా అమ్మాయి/అబ్బాయి ఆరోపణలు ఎదుర్కొంటే వెంటనే సంబంధిత పోలీస్ సిబ్బందికి తెలియజేయాలని తెలిపారు. లైంగిక వేధింపులను ఉద్దేశపూర్వకంగా దాచినా అట్టి వారిపై శిక్షలు ఉంటాయని, విద్యార్థులు ధైర్యంగా ముందుకు వచ్చి వేధింపులను తెలియజేసే విధంగా వారికి ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ఏ స్థాయి వేధింపులైన శిక్షలు కఠినంగా ఉంటాయని తెలిపారు. విద్యార్థులకు భద్రత, మానసిక ప్రశాంతత కల్పించడం ద్వారా వారి కలలను సాకారం చేసుకునే విధంగా తోడ్పాటు అందించాలని తెలిపారు.

సబ్ కలెక్టర్ మాట్లాడుతూ బాలలపై వేధింపులు జరిగినప్పుడు సామాజికంగా సమస్యలు ఎదురవుతాయని భయపడకుండా చట్టపరంగా




చర్యలు తీసుకునేందుకు బాలబాలికలకు అవగాహన కల్పించి ప్రోత్సాహం కల్పించాలని తెలిపారు. ఎ. ఎస్. పి. మాట్లాడుతూ ప్రతి నెల రోజులకు కనీసం 2/3 కేసులు ఫోక్సో చట్టం క్రింద నమోదు అవుతాయని, సోషల్ మీడియా, మొబైల్ ప్రభావంతో లైంగిక వేధింపుల సంఘటనలు అతి చిన్న వయసులో పాల్పడడం ద్వారా బాల్యం ఉన్నత ఆశయాలను కోల్పోవడమే కాకుండా జైలు జీవితం ద్వారా వారి తల్లిదండ్రులకు బాధను కదిలిస్తారని, ఇలాంటి చర్యలు జరగకుండా ఉపాధ్యాయులు విద్యార్థులతో సన్నిహితంగా ఉంటూ బాల్యం నుంచి సన్మార్గంలో నడిచే విధంగా వారికి అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సి.డి.పి.ఓ. ఉమ, ఎ.సి.ఎం.ఓ. జగన్, బాలల పరిరక్షణ అధికారి రమణ, శిక్షణ రిసోర్సెస్ డాక్టర్ రాము, సంబంధించిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం చిత్ర పటానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ నాయకులు

**కడెం, సెప్టెంబర్ 2,సూర్య మేజర్ న్యూస్ :**

కడెం మండల కేంద్రంలో స్థానిక సంస్థల్లో వెనుకబడిన కులాలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం తీసుకున్న చారిత్రకమైన నిర్ణయాలకు హర్షిస్తూ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు, ఖానాపూర్ శాసనసభ సభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ ల చిత్రపటాలకు కడెం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా హాజరైన మార్కెట్ కమిటీ చైర్మన్ భూషణ్,జిల్లా కాంగ్రెస్ నాయకులు సతీష్ రెడ్డిలు మాట్లాడుతూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపి , యావత్ బీసీ సమాజం కాంగ్రెస్ పార్టీకి రుణపడి ఉంటుందని అన్నారు. దేశంలోనే ఏ ముఖ్యమంత్రి తీసుకోని నిర్ణయం రేవంత్ రెడ్డి తీసుకోవడం శుభ పరిణామం అని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మల్లేష్ యాదవ్,నిర్మల్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు,తరి శంకర్,యూత్ కాంగ్రెస్



మండల అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, జిల్లా యూత్ కార్యదర్శి మల్లేష్ , ఖానాపూర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కడార్ల నర్సయ్య , మాజీ సర్పంచులు బొడ్డు గంగన్న, లక్ష్మణ్, కడం టౌన్ మైనార్టీ అధ్యక్షులు బబ్లు, ఏఎంసీ డైరెక్టర్ యాదగిరి, ఆత్మ డైరెక్టర్ శేఖర్, సీనియర్ నాయకులు ధర్మయ్య, రాజన్న, ప్రతాప్,రఫీక్, నారాయణ మల్లయ్య, బ్రహ్మచారి, సత్యం చారి, సౌధాని రాజన్న, గంగన్న, రమేష్, పాలకుర్తి కృష్ణ, శేఖర్, సత్యం, చింతల రాజన్న గంగాధర్ ,జడ రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో వ్యవసాయ యాంత్రీకరణ అభివృద్ధి దిశగా చర్యలు

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,సెప్టెంబర్ 2,సూర్య మేజర్ న్యూస్ :**

వ్యవసాయ సాగును సులభతరం చేసేందుకు ప్రభుత్వం వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా వ్యవసాయ, గ్రామీణ అభివృద్ధి,బ్యాంకింగ్, ఉద్యానవన, పట్టు పరిశ్రమల శాఖల అధికారులతో వ్యవసాయ యాంత్రికరణ, జాతీయ ఆహార భద్రత పథకం అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతుల శారీరక శ్రమను తగ్గించి వ్యవసాయ సాగులో పనిముట్ల వినియోగాన్ని పెంపొందించి పంట సాగును సులభతరం చేసేందుకు ప్రభుత్వం వ్యవసాయ యాంత్రీకరణ పథకం ద్వారా అవకాశం కల్పిస్తుందని తెలిపారు. ఈ నేపథ్యంలో 2025 - 26 సంవత్సరానికి గాను పథకం అమలు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, జిల్లాలోని అన్ని మండలాలలో లబ్ధిదారుల



ఎంపికకు కార్యచరణ రూపొందించడం జరుగుతుందని తెలిపారు. మొక్కల సంరక్షణ, ట్రాక్టర్ సహాయ పరికరాలతో పాటు వివిధ రకాలైన పరికరాలను వినియోగించి జిల్లాలోని 3 వేల 458 హెక్టార్లలో పంట సాగు కొరకు 2 కోట్ల 35 లక్షల రూపాయలు కేటాయించడం జరిగిందని తెలిపారు.ఈ పథకంలో ఎస్. సి.,ఎస్.టి., మహిళా రైతులు, చిన్న కమతాల రైతులకు 50 శాతం రాయితీ, పెద్ద కమతాలు, మిగతా రైతులకు 40 శాతం రాయితీతో పరికరాలు అందించడం జరుగుతుందని తెలిపారు. జాతీయ ఆహార భద్రత, పోషణ పథకం క్రింద 2025 - 26 సంవత్సరానికి గాను వానాకాలం 2025, యాసంగి 2025-26 గాను 4 వేల 432 హెక్టార్లలో వరి ధాన్యం, పప్పు ధాన్యాలు, పత్తి పంటలు సాగు చేసేందుకు 57 లక్షల రూపాయలతో లక్ష్యాలను ఆమోదించడం జరిగిందని తెలిపారు.ఈ పథకం క్రింద వానాకాలం 2025కు గాను 100 శాతం రాయితీతో 24 క్వింటాళ్ల వరి (డెమో), 50 శాతం రాయితీతో 66.8 క్వింటాళ్ల వరి (సాధారణ) విత్తనాలను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాలలో ఈ పథకం అమలు చేసే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, వరి విత్తనాలతో పాటు సేంద్రియ ఎరువులు, పి.పి. కెమికల్స్ పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో వ్యవసాయ సాగు విస్తీర్ణం పెంపొందించే దిశగా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి భుక్యా ఛాత్రు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి అనిత సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గణనాథునికి ప్రత్యేక పూజలు చేసిన కలెక్టర్ ఎస్పీ

**అదిలాబాద్, సెప్టెంబర్ 2 సూర్య మేజర్ న్యూస్**



పట్టణంలోని పోలీస్ హెడ్ క్వాటర్స్ లో పోలీసుల ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణపతికి ప్రత్యేక పూజలు చేసిన జిల్లా అధికారులు పూజా కార్యక్రమం అనంతరం మహా అన్నదాన నిర్వహించారు ఇట్టి కార్యక్రంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, సెకండ్ బెటాలియన్ కమాండెంట్ నీతిక పంత్, డి ఎఫ్ ఓ ప్రశాంత్ బాజీరావు పాటిల్, ఉట్నూరు ఎఎస్పీ కాజల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు

## ఎస్సీ, ఎస్టీ కమిషన్ సిఫారసులతో
### జిల్లాలో 6 రెసిడెన్సియల్ స్కూల్స్ అభివృద్ధికి రూ 3.01 కోట్లు మంజూరు

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 02, సూర్య మేజర్ న్యూస్:**

జిల్లాలోని 6 సాంఘిక సంక్షేమ గురుకుల రెసిడెన్షియల్ పాఠశాల అభివృద్ధికి ప్రభుత్వం రూ,,3.01 కోట్ల నిధులు మంజూరు చేసింది. గత నెల 18న రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, సభ్యుడు రేణికుంట్ల ప్రవీణ్ ఈ మేరకు బెల్లంపల్లి పట్టణంలోని సీవోఈ బాలుర పాఠశాల, బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలను సందర్శించి పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకుని, సోషల్ వెల్ఫర్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలపై అధికారులతో చేసిన రివ్యూ లో గుర్తించిన సమస్యలపై జిల్లా కలెక్టర్ కు నివేదించవంచిన మేరకు సోషల్ వెల్ఫర్ సెక్రటరీ పాఠశాలల అభివృద్ధికి రూ, 3.01 కోట్లు నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ నిధులకు, చేపట్ట నున్న పనులకు అడ్మినిస్ట్రేటివ్ మంజూరు, ఉత్తర్వులు విడుదల చేశారు. జిల్లా లోని బెల్లంపల్లి సీవోఈ పాఠశాలలో పేరెంట్ వెయిటింగ్ హాల్ నిర్మాణం, కాంపౌండ్ వాల్ ఎత్తు పెంచుట, వాటర్ ప్లాంట్ ల రిపేరింగ్, అడిషనల్ డైనింగ్ హాల్ నిర్మాణం కు రూ,,45 లక్షలు, బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలలో కాంపౌండ్ వాల్ ఎత్తు పెంచడం, లైబ్రరీ నిర్మాణం, తరగతి గదుల మరమ్మత్తుల కొరకు రూ,,60 లక్షలు, చెన్నూరు బాలికల పాఠశాలలో వేటింగ్ హాల్, అదనపు తరగతి గదుల నిర్మాణం, మరమ్మత్తుల పనులకు రూ,,81 లక్షలు, మందమర్రి బాలికల పాఠశాలలో మరమ్మత్తుల పనులకు రూ,, 25 లక్షలు, లక్షెట్టిపేట బాలికల పాఠశాల లలో మరమత్తు పనులకు రూ,,30 లక్షలు, జైపూర్ లో పాఠశాల మేజర్ రిపేర్లకు నులకు రూ,,60 లక్షలు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. పనులు చేపట్టేందుకు వీలుగా టెండర్లు పిలవాలని టీ జీ ఈ డబ్ల్యూ ఐ డీ సీ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశిస్తున్నట్టు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## పాస్ పోర్ట్ దొరికితే ఇవ్వగలరు

**కడెం,సూర్య మేజర్ న్యూస్ :** పాస్ పోర్ట్ నెంబర్.ఎన్8330114 గల ఒరిజినల్ పాస్ పోర్ట్ తేది. 20.07.2025 రోజునా మా ఇంటి నుండీ కడం కి నాయొక్క ద్విచక్రావాహనం పై వెళ్తుండగా మార్గ మధ్యలో ఎక్కడో పడిపోయింది.దొరికిన వారు ఈ నెంబర్‌కు 9492131889 తెలియజేయగలరని బాదితుడు కొత్తపల్లి. రాజేశ్వర్ కోరారు.

## జామడలో గణేష్ పూజలో పాల్గొన్న టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క

**ఉట్నూర్ సూర్య మేజర్ న్యూస్:** నార్నూర్ ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండలం జామడ గ్రామంలో గణేష్ పూజ కార్యక్రమంలో మంగళవారం టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క పాల్గొన్నారు.గణనాథుడిని దర్శించి భక్తి భావనతో ప్రత్యేక పూజలు చేసిన సుగుణక్క..వినాయకుడి ఆశీస్సులు ఉంటే అన్ని అడ్డంకులు తొలగిపోతాయి, ప్రజల జీవన విధానం సుఖసంతోషాలతో నిండుతుందని పేర్కొన్నారు.సమాజంలో భక్తి, ఐక్యత ఉండాలని, అందరం కలిసి పనిచేస్తేనే గ్రామాలు, రాష్ట్రం అభివృద్ధి సాధిస్తుందని అన్నారు.అనంతరం గ్రామస్తులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి స్థానిక సమస్యలను ఆరా తీశారు. ప్రజల సమస్యలను శ్రద్ధగా విన్న ఆమె, వాటిని పరిష్కరించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజలతో ఉంటుందని సుగుణక్క స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో.. ఆదిలాబాద్ జిల్లా సార్ మేడి మెస్రం దుర్గ పటేల్, వెడ్మ జైవంత్ రావ్ మహారాజ్, మాజీ సర్పంచ్ మాడవి రూప్ దేవ్, మాజీ సర్పంచ్ కొట్నాక్ గణపతి,ఆత్రం రాహుల్,గ్రమస్థులు కుంరం రాంజీ పటేల్, దేవరీ కుంరం యాదవ్ షా, కుంరం బాపూరావ్, తొడసం సోనేరావ్, తొడసం సోంజీ, ఓంనాథ్,కమ్ము, తదితరులు పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్స్ దుకాణాలను తనిఖీ చేసిన సబ్ కలెక్టర్ యువరాజ్ మర్మాట్

**ఉట్నూర్ సూర్య మేజర్ న్యూస్ :** ఉట్నూర్లోని వివిధ ఫర్టిలైజర్స్ దుకాణాలను మంగళవారం సబ్ కలెక్టర్ యువరాజ్ మర్మాట్ తనిఖీ చేశారు. ఈసందర్భంగా రిజిస్టర్లను తనిఖీ చేసి దుకాణాల్లో ఉన్న వివిధ మందుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే దుకాణాల్లో రిజిస్టర్లను మెయింటెయిన్ చేస్తూ రైతులకు అందించే మందుల వివరాలను తప్పకుండా నమోదు చేసుకోవాలన్నారు. అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో ఏఓ. రమేష్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరూ అపోహలు వీడి నేత్ర, అవయవ దానానికి ముందుకు రావాలి
### - నేత్ర, అవయవ దానం పై జనహిత సేవా సమితి కృషిని అభినందిస్తూ సత్కారం.

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 02, సూర్య మేజర్ న్యూస్:**

హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో వాసన్ ఐ బ్యాంకు వారు నిర్వహించిన నేత్ర అవయవ దానం 40 వ వార్షికోత్సవ కార్యక్రమంలో నేత్ర అవయవ దానం కొరకు ప్రజలకి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆరు నేత్రదాన కార్యక్రమాలు నిర్వహించిన జనహిత సేవా సమితి యొక్క సేవలని అభినందిస్తూ తెలంగాణ నేత్ర అవయవ దాతల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మరియు సదశయా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు టి. శ్రవణ్ కుమార్ జనహిత సభ్యులు బియ్యాల అంజయ్య ను శాలువా తో సత్కరించి అభినందన పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ ఈ సత్కారానికి కారణమైన నేత్ర అవయవ దానం కొరకు ముందుకు వస్తున్న దాతలకి అవగాహన కల్పిస్తున్న జనహిత సభ్యులని నేత్రదాతల కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## జనసేనుడు పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**మందమర్రి, సెప్టెంబర్ 2, సూర్య మేజర్ న్యూస్**

జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, పవర్ స్టార్ కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా విద్యార్థివిభాగం అధ్యక్షుడు చెన్నూర్ నియోజక వర్గ నాయకులు ఆవులసాగర్ అద్వర్యంలో పట్టణంలోని




కోరేగేట్టు ఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజల మనిషి, సమాజ శ్రేయోభిలాషి రియల్ హీరో పవన్ కళ్యాణ్ నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలని ఆకాంక్షించారు. లక్షలాది అభిమానుల గుండెల్లో పవర్ స్టార్ గా అనూహ్యమైన స్థానం సంపాదించుకున్న పవన్ కళ్యాణ్ భవిష్యత్తులో రాజకీయంగా మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని స్వామివారిని వేడుకున్నారు. ప్రజలకు మేలు చేసే కార్యక్రమాలకు జనసేన పార్టీ ముందుంటుందని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలంగాణలో పోటీచేసేందుకు జనసేన సిద్ధం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ముఖ్య నాయకులు మేకల పవన్ కళ్యాణ్, రోడ్డ శేఖర్, ఆవుల శ్రావణ్, చరణ్, ప్రసాద్, వినయ్, అజయ్, సాయి, అరుణ్, సురేష్, రమేష్, పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కాగజ్‌నగర్‌లో బిఆర్ఎస్ నాయకుల రాస్తా రోకో నిరసన
### పిసి ఘోష్ కమిషన్, కాంగ్రెస్ కుట్రలపై ఆగ్రహం

**కాగజ్‌నగర్, సెప్టెంబర్ 02, సూర్య మేజర్ న్యూస్:**

సిర్పూర్ నియోజకవర్గంలోని కాగజ్‌నగర్ పట్టణంలో గల తెలంగాణ తల్లి చౌరస్తా వద్ద ఈ రోజు మంగళవారం భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) నాయకులు, డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ యొక్క ఆదేశాల మేరకు సిర్పూర్ నియోజకవర్గ కన్వీనర్ లెండుగురే శ్యామ్ రావు ఆధ్వర్యంలో రాస్తా రోకో,




నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. పిసి ఘోష్ కమిషన్ నివేదిక, కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క తప్పుడు ఆరోపణలు, రాజకీయ కుట్రలకు వ్యతిరేకంగా ఈ నిరసన జరిగింది. బిఆర్ఎస్ నాయకులు తెలిపిన వివరాల ప్రకారం, కాంగ్రెస్ పార్టీ, పిసి ఘోష్ కమిషన్ లక్ష్యం ఒక్కటే – తెలంగాణ రైతులపై కక్ష సాధించడం, తెలంగాణను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లిన కేసీఆర్, హరీష్ రావు పై రాజకీయంగా కుట్రలు పన్నడం. ఈ విజయాలను సహించలేని కాంగ్రెస్ మరియు కమిషన్, కేసీఆర్, హరీష్ రావు పై తప్పుడు ఆరోపణలు, అడ్డంకులు సృష్టించడం, ఫైళ్ల ఆటలు ఆడుతున్నాయని బిఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. పిసి ఘోష్ కమిషన్ నివేదిక అంటే కాంగ్రెస్ స్క్రిప్ట్. కాంగ్రెస్ పాలన అంటే తెలంగాణ అభివృద్ధికి బ్రేక్, అని వారు పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలు ఈ కుట్రలను అర్థం చేసుకున్నారని, రైతుల పొలాలు ఎండిపోకుండా, తెలంగాణ కలలు చెదరకుండా, కేసీఆర్, హరీష్ రావు పై జరుగుతున్న ప్రతి కుట్రను బిఆర్ఎస్ మట్టికరిపిస్తుందని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు, టౌన్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### సికిల్ సెల్ వ్యాధిగ్రస్థులకు
## నిరంతరం మందులు అందించాలి
### - జిల్లా అధ్యక్షుడు చుంచు శంకర్ వర్మ మాదిగ

**నస్పూర్, సెప్టెంబర్ 2, సూర్య మేజర్ న్యూస్:**

రాష్ట్రంలో సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులు సుమారు 10 నుంచి 12వేల మంది ఉన్నారని, వీరందరికీ నిరంతరం మందులు అందించాలని, తలసేమియా



సికిల్ సెల్ వెల్ఫేర్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు చుంచు శంకర్ వర్మ మాదిగ ఒక ప్రకటనలో తెలిపారు. సికిల్ సెల్ వ్యాధి జన్యు పరంగా, వంశపారంపర్యంగా వచ్చే వ్యాధి, ఇది దీర్ఘకాలికంగా ఉంటుందని, వ్యాధిగ్రస్తులు జీవితాంతము ఖరీదైన మందులు వాడాల్సి వస్తుందని అన్నారు. కూలి పని చేసుకునే కుటుంబాలకు, ఇంత ఖరీదైన మందులు భారంగా మారుతుందని, నార్మల్ మందులు ఏ విధంగా ప్రజలకు అందిస్తుందో, అదేవిధంగా ఈ వ్యాది గ్రస్తులందరికీ ప్రభుత్వం ఉచితంగా మందులు అందించాలని కోరారు.

## కాళేశ్వరం పై అసత్య ఆరోపణలు మానుకోవాలి - బిఆర్ఎస్

**గుడిహత్నూర్, సెప్టెంబర్ 1 మేజర్ సూర్య న్యూస్:**

బిఆర్ఎస్ హయంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు పై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అసత్య ఆరోపణలు మానుకోవాలని మండల బిఆర్ఎస్ నాయకులు అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు పై చేస్తున్న ఆరోపణలకు వ్యతిరేకంగా మంగళవారం బిఆర్ఎస్ నాయకులు నల్ల బ్యాడ్జీలు ధరించి మండల కేంద్రంలోని బస్టాండ్ ఎదుట గల అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకుడు మాజీ మార్కెట్ చైర్మన్ తిరుమల గౌడ్ మాట్లాడుతూ కెసిఆర్ పై కక్షతోనే కాంగ్రెస్ ప్రభుత్వం సిబిఐ విచారణ చేపడుతున్నారని ఆయన అన్నారు.50 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో కాళేశ్వరం లాంటి ఒక గొప్ప ప్రాజెక్ట్ నిర్మించి రైతుల కన్నీళ్లు తుడువాలని ఆలోచన ఎందుకు రాలేదన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టు పై ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదిక అబద్ధపు నివేదిక అని కాళేశ్వరం ప్రాజెక్టు వలన బీడు భూముల్లో నీళ్లు పారించడం వలన రైతులు పచ్చని పంట పండించారని అన్నారు.అది కేవలం అపార భగీరథుడు కేసీఆర్ వల్లే సాధ్యమైంది అన్నారు.కేసిఆర్ పై కాంగ్రెస్ ప్రభుత్వం సిబిఐ విచారణ చేపడుతామని అనడం సిగ్గుచేటు అన్నారు.బిఆర్ఎస్ పార్టీకి బెదిరింపులు కేసులు కొత్తవి కాదని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల ప్రయోజనాల కోసం బిఆర్ఎస్ పార్టీ ఎన్ని పోరాటాల కైనా సిద్ధమన్నారు. ఈ కార్యక్రమంలో పిఎస్సిఎస్ చైర్మన్ సంజీవ్ ముండే, బిఆర్ఎస్ నాయకులు జాదవ్ రమేష్, రవి నాయక్, జమిర్, జాదవ్ భీం రావ్,ససానే సిద్ధార్థ్, తేలంగే మాధవ్, దోమకొండ సుధాకర్, గఫార్, షిందే రాము,తోగరే ప్రకాష్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా వై.ఎస్.ఆర్ వర్ధంతి
### - వైయస్ రాజశేఖర్ రెడ్డి చేసిన సేవలు మరువలేనివి - ఆడే గజేందర్

**నేరడిగొండ సెప్టెంబర్ 2 సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆడే గజేందర్ ఆధ్వర్యంలో ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి చేసిన సేవలను ప్రజల జీవితాల్లో స్థిర స్థాయిగా నిలిచిపోయాయని అన్నారు. ప్రజా సంక్షేమ పథకాలు తీసుకొచ్చిన మహనీయుడని కొనియాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఆరోగ్యశ్రీ, ఉచిత విద్యుత్, జలయజ్ఞం,ఫీజు రియంబర్స్మెంట్, బడి ఈడు పిల్లల నుండి ముసలి వారి వరకు సంక్షేమ పథకాల సారథిగా పేదల ఎదుగుదలకు బాటలు వేసిన మహనీయుడని అన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి భౌతికంగా మనకు దూరంగా ఉన్న వారి పథకాలు ద్వారా లబ్ధి పొందిన ప్రతి ఒక్కరి జీవితాల్లో ఇప్పటికీ కలకాలం గా నిలిచి ఉంటారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎలేటి రాజశేఖర్ రెడ్డి, బోథ్ మాజీ ఎంపీటీసీ కురుమే మహేందర్, ఇచ్చోడ మాజీ ఎంపీటీసీ జావిద్, సీనియర్ నాయకులు బొజ్జ సాయన్న, ఆసిఫ్ ఖాన్, మురళి గౌడ్, రమేష్, బీమరాజ్ గౌడ్, ఎండి సద్దాం,మౌలానా, కేవల్, శ్రీనివాస్, రాజేష్,తదితరులు పాల్గొన్నారు.



## ఓబి ఉత్పత్తి లక్ష్యాని తప్పనిసరిగా సాధించాలి



**శ్రీరాంపూర్, సెప్టెంబర్ 03, సూర్య మేజర్ న్యూస్**

శ్రీరాంపూర్ ఏరియాలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ బి వెంకన్న జాదవ్ ఇందారం ఉపరితల గనిని ఏరియా జనరల్ మేనేజర్ ఎం. శ్రీనివాస్ తో లిసి సందర్శించి మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా ఇందారం ఉపరితల గని యొక్క 2025 – 26 ఆర్థిక సంవత్సర ఉత్పత్తి లక్ష్యం బొగ్గు నాణ్యత పై సమీక్షించడం జరిగింది. క్వారీలోని కోల్ బెంచ్ లను ప్రత్యక్షంగా పరిశీలించి, వర్షాకాలంలో బొగ్గు రవాణాకు ఎటువంటి ఆటంకం జరగకుండా ఓబి ఉత్పత్తి లక్ష్యాలను తప్పనిసరిగా సాధించాలని, అలాగే పర్యావరణాన్ని కాపాడుతూ భవిష్యత్ తరాలకు మంచి గాలి, నీరు అందించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు ఆఫీసర్లు ఏవీ రెడ్డి, చిప్ప వెంకటేశ్వర్లు, డీజీఎం మార్కెటింగ్ సురేందర్ రాజు, ఇందారం ఉపరితల గని మేనేజర్లు నాగన్న, శంకర్, గని రక్షణాధికారి ఎల్. మహేష్, సర్వే అధికారి రామ్మోహన్, సెక్యూరిటీ అధికారి జక్కా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఆశా వర్కర్లకు వైద్య సిబ్బందికి అవగాహన కార్యక్రమం

**మంచిర్యాల (హాజీపూర్) సూర్య మేజర్ న్యూస్:**

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. అనిత ఆదేశానుసారం హాజీపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా కార్యకర్తలకు వైద్య



సిబ్బందికి అవగాహన కార్యక్రమాలు మంగళవారం చేపట్టినట్టు బుక్క వెంకటేశ్వర్ జిల్లా మాస్ మీడియా అధికారి తెలియజేసినారు. ఈ సందర్భంగా ఈ నెలలో టీకాల కార్యక్రమం పైన టీకాల ద్వారా లాభాలు వాటి వివరములను తెలియజేయడం జరిగినది. అదేవిధంగా గ్రామాలలో పకడ్బందీగా చేపట్టాలని 100% టీకాలను ఇవ్వాలని వ్యాధులు ప్రబలే అవకాశమున్నందున ముందస్తు చర్యలు చేపట్టడంలో భాగంగా గ్రామపంచాయతీ మున్సిపల్ సిబ్బంది సహకారంతో వ్యాధులు ప్రజల కుండా పరిసరాల పరిశుభ్రత పైన అవగాహన కలిగించాలని అదేవిధంగా సంక్రమణ వ్యాధులు పైన అవగాహన కలిగించడం జరిగింది. ఈ సమావేశంలో డాక్టర్ లహరి వైద్యాధికారి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కాశీపూర్, రఘుపతి హెచ్ఈఓ పద్మ డి పి హెచ్ ఎన్, సుమన్ ఎపిటిమల లిస్ట్ ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. అదేవిధంగా గ్రామాలలో వైద్యం అందించడంతో భాగంగా అవగాహన కార్యక్రమాలు కూడా చేపట్టాలని లింగ నిర్ధారణ పైన తల్లులకు ఇంటి పెద్దలకు అవగాహన కలిగించాలని కోరినారు. ముఖ్యంగా ప్రజలు ఈ వర్షాకాలంలో కీటక జనిత వ్యాధులైన మలేరియా డెంగ్యూ లాంటి జ్వరాలకు బారిన పడే అవకాశం ఉన్నందున వారంలో రెండు రోజుల పాటు ఎవరి ఇంటిలో వారు డ్రైడే పాటించాలని ఇంటి చుట్టూ నీరు నిలవ లేకుండా చేసుకోవాలని కోరినారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హానిత ఆదేశానుసారము జిల్లాలో చర్యలు చేపట్టినట్టు తెలియజేసినారు.



## నరేంద్ర మోదీ తల్లి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన రాహుల్ గాంధీ వెంటనే క్షమాపణలు చెప్పాలి
### -అమిరిశెట్టి రాజ్ కుమార్

**మంచిర్యాల టౌన్, సెప్టెంబర్ 2,సూర్య మేజర్ న్యూస్:** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తల్లి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన రాహుల్ గాంధీ వెంటనే క్షమాపణలు చెప్పాలి బీజేపీ మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ గర్మిళ్ళ జోనల్ అధ్యక్షులు అమిరిశెట్టి రాజ్ కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం రాజు ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం చేశారు.ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ బీహార్ లో ఎన్నికలలో భాగంగా ఓటు చోరీ సభలు పెడుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు అన్నారు.ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తల్లి పైన అనుచిత వాఖ్యలు చేసి ప్రధానమంత్రిని కించపరిచే విధంగా మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు.మూడుసార్లు దేశ ప్రజలు నిన్ను తిరస్కరించిన నీకు సిగ్గు రావడం లేదు అని అన్నారు. ప్రపంచ దేశాలు నరేంద్ర మోడీని కీర్తిస్తుంటే రాహుల్ జీర్ణించుకోలేని దద్దమ్మ అన్నారు.భవిష్యత్తులో దేశ ప్రజలు రాహుల్ కు తగిన గుణపాఠం చెబుతారు అన్నారు. ఇకనైనా రాహుల్ బుద్ధి మార్చుకో, లేనిచో భారతీయ జనతా పార్టీ నిన్ను తరిమికొట్టే రోజులు దగ్గరనే ఉన్నవి అన్నారు. ఈ కార్యక్రమంలో నస్పూర్ జోన్ అధ్యక్షులు కర్రె చక్రవర్తి, ప్రధాన కార్యదర్శి మేరడి కొండ శ్రీనివాస్, బింగి సత్యనారాయణ, రెడ్డి మల్ల అశోక్, మద్ది సుమన్, పచ్చ వెంకటేశ్వర్లు, చిరంజీవి, రాజబాబు, కుమార స్వామి, నరేందర్, సతీష్, సత్యనారాయణ, విష్ణు, సాయి, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు సమస్యలపై నిర్భయంగా సంప్రదించవచ్చు
## - మహిళలు ర్యాగింగ్ ,ఈవ్టీజింగ్, హింసకు గురి అయినట్లయితే జిల్లా షీ టీమ్ ను సంప్రదించండి
## - జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్

**ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలోని మహిళలు, యువతులు ఎవరైనా హింసకు గురి అయినట్లయితే నిర్భయంగా పోలీసులను సంప్రదించవచ్చని జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్



మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మహిళలు, చిన్నపిల్లల రక్షణ కోసం షీటీం, యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ టీం, భరోసా సెంటర్లు పనిచేస్తున్నాయని తెలిపారు. విద్యార్థినులు, మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దని, ధైర్యం గా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై చర్యలు తీసుకుంటామన్నారు.కళాశాల, పాఠశాలల విద్యార్థులకు ర్యాగింగ్, ఈవీ టిజింగ్, ఫోక్సో, షీటీం, యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ పై షీ టీం,భరోసా టీం,సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారుల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలియజేశారు.మహిళలు పనిచేసే ప్రదేశాల్లో ఏదైనా హింసకు గురి అయినట్లయితే షీ టీం ని సంప్రదించాలని తెలియజేశారు. జిల్లా వ్యాప్తంగా ఆగస్ట్ నెలలో షీటీం ద్వారా 83 హాట్స్పాట్ ప్రదేశాలను గుర్తించినట్టు,25 అవేర్నెస్ ప్రోగ్రామ్స్,ద్వారా విద్యార్దిని, విద్యార్థులకు అవగాహన కల్పించామని మరియు 08 మందిని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నట్లు,11 పిర్యాదులలో 03 ఎఫ్.ఐ.ఆర్, 08 కేసులలో కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందని తెలియజేశారు.చిన్న పిల్లలు, మహిళల రక్షణ విషయంలో పోలీసు శాఖ పటిష్ట చర్యలు చేపడుతుందన్నారు. మహిళలు సామాజిక మాధ్యమాలైన ఫేస్ బుక్,వాట్సాప్, ఇన్స్టాగ్రామ్ వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని, ఫొటోలు, వీడియోలు పోస్టుచేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించి అన్ని రకాల భద్రత చర్యలు తీసుకోవాలని సూచించారు.ఎవరైనా మహిళలు,పిల్లలు హరాస్మెంట్ గురి అయినట్లు గమనిస్తే,పోలీసులను నేరుగా సంప్రదించలేని వారు షీ టీంని సంప్రదించాలని తెలియజేశారు. జిల్లా వ్యాప్తంగా రెండు షి టీమ్లు పనిచేస్తున్నాయని, ఆసిఫాబాద్ డివిజన్ షీ టీం నెంబర్ 8712670564, కాగజ్నగర్ డివిజన్ షీ టీం నెంబర్ 8712670565 లేదా డయల్ 100కు సమాచారం అందించాలని, సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.

## బదిలీపై వెళ్తున్న అధికారులకు ఘనంగా సన్మానం

**రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 02, సూర్య మేజర్ న్యూస్**

మందమర్రి ఏరియా రామకృష్ణాపూర్ సివిల్ ఇంజనీరింగ్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఇద్దరు అధికారులు ఇటీవల బదిలీ అవడం జరిగింది, ఇందులో ఒకరు సూపర్వైజర్ సమ్రాన్ శ్రీరాంపూర్ ఏరియా జైపూర్ పవర్ ప్లాంట్ కు బదిలీ కాగా మరో అధికారి జెఈ దేవ్ కుమార్, మందమర్రి ఏరియాలోనే అంతర్గత బదిలీ పై వెళ్లడం జరిగింది, ఇందులో భాగంగా మంగళవారం సివిల్ విభాగంలో పనిచేస్తున్న ఉద్యోగులు కాంట్రాక్ట్ కార్మికులు ఈ ఇద్దరినీ శాలువాలతో ఘనంగా సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డివైఎస్ఈ శ్రీధర్ పాల్గొని ప్రసంగించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్థానిక సింగరేణి ఉద్యోగి కుమారుడైన సమ్రాన్ ఇక్కడే పుట్టి ఉన్నత చదువులు చదువుకుని చిన్న వయసులోనే సింగరేణి కాలరీస్ లో ఉద్యోగాన్ని పొంది గత పది సంవత్సరాలుగా రామకృష్ణాపూర్ సివిల్ కార్యాలయంలో పనిచేస్తున్న తోటి కార్మికులతో సత్సంబంధాలు కొనసాగిస్తూ పలు కాలనీలోని అభివృద్ధి పనులు, అదేవిధంగా వాటర్ సప్లై పనులు సమర్థవంతంగా నిర్వహించడం గొప్ప విషయం అని అన్నారు, అతనిది చిన్న వయసే కాబట్టి ఇంకెంతో సర్వీస్ ఉన్నందున పదోన్నతి పొంది మళ్లీ ఒక ఉన్నత అధికారిగా రానున్న రోజుల్లో మళ్లీ మందమర్రి ఏరియాకు రావాలని కోరుకుంటున్నాను అని అన్నారు, అదేవిధంగా ఎ - జోన్ ఏరియా టౌన్ షిప్ కు సీనియర్ సూపర్వైజర్ గా ఆర్ వెంకటేశ్వర్లు నూతనంగా నియమితులైనందున అందుకు అతనికి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జెఈ విజయకుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గాండ్ల సమ్మయ్య, మాజీ వైస్ చైర్ మెన్ సాగర్ రెడ్డి, నీలం శ్రీనివాస్ గౌడ్, ఏఐటియుసి సెక్రెటరీ ముకుంద రెడ్డి, ఐఎన్టియుసి ఫిట్ సెక్రటరీ గుర్రం శ్రీనివాస్, టీబీజీకేఎస్ ఫిట్ సెక్రటరీ సంతోష్, ఫిటర్స్, పంప్ ఆపరేటర్స్, వాల్ ఆపరేటర్స్ ఇతర సింగరేణి ఉద్యోగాలు కాంట్రాక్ట్ వర్కర్స్ పాల్గొన్నారు.



## అన్యాక్రాంతమవుతున్న ప్రభుత్వ భూములను కాపాడండి.
## - రాజకీయ నాయకులు, అధికారులు ప్రభుత్వ భూములను కాపాడాలి - పేదలకు ప్రభుత్వ భూములను కేటాయించాలి- బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి రవీందర్ డిమాండ్

**లక్షెట్టిపేట, సెప్టెంబర్ 02, సూర్య మేజర్ న్యూస్:**

ప్రభుత్వ భూములను అక్రమార్కులు చేస్తున్న కబ్జాల నుంచి రాజకీయ నాయకులు, అధికారులు చొరవ తీసుకుని అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కాదసి రవీందర్ డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్షెట్టిపేట మున్సిపాలిటీతో పాటు మండలంలోని పలు గ్రామాల్లోని ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వ భూములతో పాటు చెరువులు, కుంటలు,ఇరిగేషన్ కాలువలు కూడా కబ్జాకు గురవుతున్నాయన్నారు. పట్టణంలోని మోదెల శివారులోని సర్వే నెంబర్ 59/అ లోని ప్రభుత్వ భూమిని రియల్ ఎస్టేట్ వ్యాపారులు కబ్జా చేశారని ఆరోపించారు. అదే విధంగా బోట్లకుంట, మంగలి కుంట, చాకలి కుంట చెరువులు కబ్జాలకు గురవుతున్నాయని వివరించారు. బోట్లకుంటలోని ఇందిరమ్మ గద్దె




ప్రాంతంలోని కెనాల్, ఆ పరిసర ప్రాంత ప్రభుత్వ భూమి కబ్జాకు గురైనట్టు వెల్లడించారు.మున్సిపాలిటీ, మండలంలోని పలు చెరువులకు ఎఫ్ టీ ఎల్, బఫర్ జోన్ హద్దులను నిర్ధారించాలన్నారు.ఈ కబ్జాలపై రెవెన్యూ, మున్సిపల్, ఇరిగేషన్ అధికారులు చూసిచూడనట్లు ఎందుకు వ్యవహరిస్తున్నారో తెలపాలని ప్రశ్నించారు.మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, ఎంపీ వంశీ కృష్ణ లు ప్రభుత్వ భూములను పరిరక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వ స్థలం ఉంటేనే ప్రజల కోసం పలు కార్యాలయాలను నిర్మించవచ్చన్నారు. అనంతరం బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ వ్యాపారుల ఆగడాలకు హద్దులు లేకుండా పోతున్నాయని,ఇప్పటికే మందమర్రి మండలంలో ఇదే విధంగా కబ్జాలు జరిగితే జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసి పలు ప్రభుత్వ భూములను కాపాడినట్లు వెల్లడించారు. ముఖ్యంగా ప్రభుత్వ నిషేదిత భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారులు లే అవుట్ పేర్లతో రిజిస్ట్రేషన్ చేయించుకుంటున్నారన్నారు. ప్రభుత్వ నిషేధిత జాబితాలోని భూములను ఎలా రిజిస్ట్రేషన్ చేస్తున్నారో ఆయా శాఖల అధికారులకే తెలియాలన్నారు. నాలా కన్వర్షన్ లేకుండా రిజిస్ట్రేషన్ లు చేస్తూ ప్రభుత్వ ఆదాయానికి రియల్ ఎస్టేట్ వ్యాపారులు గండి కొడుతున్నారని తెలిపారు. మున్సిపాలిటీతో పలు గ్రామాల్లో వెంచర్లు వేసి చుట్టూ పక్కల ప్రభుత్వ భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారులు కబ్జాలు చేస్తున్నట్లు తెలిపారు. సరైన అనుమతులు లేకుండా రియల్ ఎస్టేట్ వ్యాపారులు భూములను విక్రయిస్తున్న కూడా అధికారులు 'మామూలు'గా తీసుకుంటున్న నేపథ్యంలో త్వరలో బీఎస్పీ ఆధ్వర్యంలో ఆందోళనలు కూడా చేపడతామని హెచ్చరించారు. రెవెన్యూ, మున్సిపల్, ఇరిగేషన్, రిజిస్ట్రేషన్ శాఖల అధికారులు ప్రభుత్వ భూముల అన్యాక్రాంతంపై తమ వైఖరి మార్చుకోవాలన్నారు.ఇప్పటికైన ప్రభుత్వ భూములను కాపాడి వాటికి హద్దులను నిర్ణయించి, ఆ స్థలాల్లో బోర్డు లను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షుడు నాగుల కిరణ్ బాబు, నియోజకవర్గ అధ్యక్షుడు మోత్కూరి నారాయణ గౌడ్, బెల్లంపల్లి నియోజకవర్గ అధ్యక్షుడు దాగం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## చదువులో ఆదర్శంగా... క్రీడల్లో అద్భుతంగా

**మందమర్రి, సెప్టెంబర్ 2, సూర్య మేజర్ న్యూస్.**

చదువే కాదు ఆటల్లోనూ తమ అసాధారణ నైపుణ్యాన్ని ప్రదర్శించి రాష్ట్రస్థాయి పోటీల్లో అద్భుతంగా రాణిస్తున్నారు స్థానిక ఆదర్శ (మోడల్) పాఠశాల విద్యార్థులు. డ్రంకెన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో పట్టణంలోని సింగరేణి కమ్యూనిటీ హాల్లో ఆదివారం నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర స్థాయి కుంగ్ ఫు, కరాటే పోటీలలో ఆదర్శ పాఠశాల విద్యార్థులు పాల్గొని తమ సత్తాను చాటి పతకాలు సాధించారని పాఠశాల ప్రిన్సిపల్ సారా తస్నీం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను కనబరచిన సబ్ జూనియర్ కేటగిరి కటాఫ్ విభాగంలో 6వ తరగతికి చెందిన విద్యార్థులు అభిగ్న వెండి పతకం, అనన్య కాంస్య పతకాలు సాధించారని విద్యార్థుల వివరాలు వెల్లడించారు. గురువుల ప్రోత్సాహంతో విద్యతో పాటు క్రీడల్లో అద్భుతంగా రాణిస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పతకాలు సాధించి, పాఠశాలకు కీర్తి తెచ్చిన విద్యార్థులను, కోచ్ శ్రీనివాస్ ను ప్రిన్సిపాల్, పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

## ఓటర్ల ,పోలింగ్ కేంద్రాల తుది జాబితా విడుదల
## - ఎంపీడీవో కోట ప్రసాద్.

**కాగజ్నగర్, సెప్టెంబర్ 2 , సూర్య మేజర్ న్యూస్:**

రాష్ట్ర ఎన్నికల సంఘం , కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎన్నికల అధికారి/జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం మంగళవారం రోజు కాగజ్నగర్ ఎంపీడీవో కోట ప్రసాద్ ఆధ్వర్యంలో కాగజ్ నగర్ పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో 28 గ్రామ పంచాయతీలకు సంబంధించిన వార్డుల వారీ ఫోటో, ఓటర్ల తుది జాబితా, పోలింగ్ కేంద్రాల తుది జాబితా నోటీసు బోర్డుపై ప్రదర్శించడమైనది. అలాగే మండలములోని 28 గ్రామ పంచాయతీల్లో ఫోటో ఓటర్ల తుది జాబితా సంబంధిత పంచాయతీ కార్యదర్శులు ప్రదర్శించారని ఎంపీడీవో తెలిపారు.

## ముధోల్ డిగ్రీ కళాశాలలో అధ్యాపకుల కొరకు దరఖాస్తులు

**ముధోల్, సెప్టెంబర్ 02,సూర్య మేజర్ న్యూస్**



ముధోల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2025 - 26 విద్యా సంవత్సరానికి అతిథి అధ్యాపకులుగా పనిచేయుటకు అర్హత కలిగిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ కర్రోళ్ల బుచ్చయ్య గారు ఒక ప్రకటనలో తెలిపారు . పోస్ట్ గ్రాడ్యుయేషన్ లో 55% మార్కులు కలిగి ఉండాలన్నారు.సబ్జెక్టుల వారిగా రాజనీతి శాస్త్రము1,చరిత్ర1, గణిత శాస్త్రము1 ,భౌతిక శాస్త్రంలో1 ఖాళీలు ఉన్నట్లు పేర్కొన్నారు .అర్హులైన అభ్యర్థులు ఈనెల 5వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు భైంసా గోపాలరావు పాటిల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో దరఖాస్తులను చేసుకోవాలని సూచించారు. ఈనెల 6వ తేదీన భైంసా గోపాల్ రావు పాటిల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇంటర్వ్యూలు ఉంటాయని వారు పేర్కొన్నారు . ఇంటర్వ్యూలు ఉదయం 10:30 నుండి మొదలవుతాయని వారు పేర్కొన్నారు.ఇంటర్వ్యూలకు అభ్యర్థులు తమ ఒరిజినల్ పత్రాలతో హాజరుకావాలని అని పేర్కొన్నారు.

## ఘనంగా ఖాన్ అకాడమీ ఓరియంటేషన్ ప్రోగ్రాం:
## మండల విద్యాధికారి వాసాల ప్రభాకర్

కాగజ్నగర్, సెప్టెంబర్ 2 , సూర్య మేజర్ న్యూస్:

కాగజ్ నగర్ పట్టణంలోని పెట్రోల్ పంపు ఏరియా జడ్ పి ఉన్నత పాఠశాలలో మంగళవారం రోజు కాగజ్నగర్ మండలంలోని గణిత, భౌతిక ,జీవ శాస్త్ర, ఉపాధ్యాయులకు ఖాన్ అకాడమీ ఓరియంటేషన్ కార్యక్రమం




నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వాసాల ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వ ఆదేశానుసారంగా విద్యార్థులకు ఖాన్ అకాడమీ రూపొందించిన షెడ్యూల్ ను ప్రతి పాఠశాలలో అనుసరించి దాని ప్రకారమే బోధన చేయాలని సూచించారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్గా మంచేర్ల రాజేశం వ్యవహరించారు.మండలంలోని వివిధ పాఠశాలలగెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు,విషయ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జనం శాంతియుతంగా జరుపుకోవాలి
## - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**గుడిహత్నూర్ సెప్టెంబర్ 02, మేజర్ సూర్య న్యూస్:** గణేష్ నిమజ్జనం ను ప్రజలు శాంతియుతంగా, ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు.మంగళవారం ఇచ్చోడ, గుడిహత్నూర్, మన్నూర్ గ్రామంలోని పలు గణేష్ మండపాలను సందర్శించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు.గణేష్ నిమజ్జనం ప్రశాంతమైన వాతావరణంలో జరగడానికి నేరుగా యువతతో మాట్లాడారు.పోలీసు ప్రజల మధ్య సత్సంబంధాలు మెరుగుపరచడానికి జిల్లా పోలీసు యంత్రాంగం కృషి చేస్తుందన్నారు.గణేష్ కమిటీ సభ్యులతో మాట్లాడి నిమజ్జనం కేటాయించిన రోజున నిర్ణీత సమయంలోనే పూర్తి చేయాలన్నారు.నిమజ్జనం ఉత్సవాలలో డీజేలకు అసలు అనుమతి లేదని, అనుమతి లేకుండా ఎవరైనా డీజేలను పెట్టుకుంటే డీజేలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేస్తామన్నారు.నిమజ్జన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని, నిమజ్జనం లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన గట్టి బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.ఎలాంటి అత్యవసర సమయంలోనైనా డయల్ 100 ద్వారా పోలీస్ యంత్రాంగాన్ని సంప్రదించాలన్నారు.గణేష్ నిమజ్జనాలలో పోలీసులకు సహకరించి ప్రశాంతంగా నిమజ్జనం చేసి ఆదర్శంగా నిలువాలన్నారు. ఎస్పి వెంట ఉట్నూర్ ఎస్పీ కాజల్ సింగ్, ఇచ్చోడ సిఐ బండారి రాజు, ఎస్సై. శ్రీకాంత్ గణేష్ కమిటీ సభ్యులు చందాపురే కైలాష్, ప్రశాంత్, విశాల్, ఈశ్వర్ శ్యామ్ తదితరులు ఉన్నారు.